

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,1 జూన్ 2025

8 పేజీలు

## పేదల సంక్షేమానికి
# ప్రాధాన్యత

**- ఆగిరిపల్లిలో 9,425 మందికి రూ. 41,29,950 పింఛన్లు పంపిణీ**





**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్** :రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా కింద 65లక్షల మందికి ప్రతినెలా2,712కోట్ల రూపాయలను అందిస్తున్నామని ఏలూరు జిల్లాలో 2.58 లక్షల మందికి రూ.113 కోట్లు అందిస్తున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. శనివారం నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లిలో సచివాలయం సిబ్బంది చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రికొలుసుపార్థసారథి ఆకస్మికంగా పరిశీలించారు.అనంతరంస్వయంగా కొందరు లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయతగా పలకరిస్తూ రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి పింఛన్ సొమ్ము అందజేశారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ భారతదేశంలో ఏరాష్ట్రంలో లేనివిధంగా కోట్లాది రూపాయలతో సామాజిక పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షనలకు ఒక సంవత్సరానికే 33 వేల 600 కోట్లు ఖర్చుచేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ఆగిరిపల్లి మండలంలో 9,425 మందికి గాను రూ.రూ.41,29,950లు అందిస్తున్న ప్రభుత్వం మాది అన్నారు. రాష్ట్రంలో

- తరువాయి 2లో..

## అభివృద్ధి పనుల్లో జాప్యం జరిగితే
# సహించేది లేదు

**- గత ప్రభుత్వ విధ్వంసం నుంచి అభివృద్ధివైపు అడుగులు**

**- అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి రామానాయుడు**





**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** పాలకొల్లు పట్టణంలో కొట్లాది రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, జాప్యం జరిగితే సహించేది లేదని రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుహెచ్చరించారు. శనివారం పలుఅభివృద్ధి పనులనుకూటమి నాయకులు, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా టిడ్కో గృహాల కాలనీ ప్రాంతంలో అధికారులతో పనులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ పాలకొల్లు పట్టణంలో గత ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంసం నుంచి అభివృద్ధివైపు పరుగులు పెట్టిస్తున్నామన్నారు.ప్రధానంగా గతటిడిపి ప్రభుత్వం లో చేపట్టిన పలు అభివృద్ధి పనులు జగన్ ఐదేళ్ల పాలనలో పూర్తిగా గాలికి వదిలేసారు అన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆయా అభివృద్ధి పనులు పూర్తయ్యేందుకు గడువును పెట్టుకొని ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రధానంగా గత టిడిపి ప్రభుత్వంలో 80 శాతం పూర్తయిన టిడ్కో గృహాలను గత ప్రభుత్వం పట్టించుకోకుండా అరబస్తా సిమెంట్ గాని, రూపాయి ఖర్చుగాని పెట్టకుండా గాలికి వదిలేసింది

- తరువాయి 2లో..

# అభివృద్ధి పనులపై సుదీర్ఘ సమీక్ష

**- పాల్గొన్న 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్**






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ ఏలూరు జిల్లాలో కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతి, మౌలిక సదుపాయాలకు సంబందించిన అంశాలపైన జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి సమన్వయంతో సమీక్షచేశారు,

- తరువాయి 2లో..

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**- పాల్గొన్న జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే బొలిశెట్టి**





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం పట్టణంలోని మిలటరీ కాలనీ, రూరల్ మండలం వెంకట రామన్నగూడెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ సెక్రటరీ,పశ్చిమగోదావరి జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కలిసి గ్రామంలో పర్యటించి లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు. ఈసందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి ఎం.సూర్య కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ ఈరోజు ఉదయం నుండి ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రశాంత వాతావరణంలో అర్హులైన వారందరికీ సిబ్బందిపింఛన్‌పంపిణీ చేస్తున్నరన్నారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో అర్హులైన వారికి ఒకరోజు ముందుగానే పింఛను అందజేయటం జరుగుతుందని అన్నారు. జిల్లాలో 2,23,675 మంది లబ్ధిదారులకు రూ.96.73 కోట్లను 4,600 మంది సిబ్బందితో ఈరోజు ఉదయం 7 గంటల నుండి పంపిణీ చేయడం జరుగుతుందని సాయంత్రం కల్లా పింఛన్ల పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందని

- మిగతా 2 లో..

**2న చింతలపూడిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ**

## వైసిపి వాలంటీర్ల విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా
# 'పాలపర్తి'



**తాడేపల్లి/యలమంచిలి,మేజర్ న్యూస్:** వైసిపి వాలంటీర్స్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా యలమంచిలి మండలం వై.వీ.లంక గ్రామానికి చెందిన పాలపర్తి సందీప్ కుమార్‌ను నియమించినట్లు అధిష్టానం నుండి శుక్రవారం ఒక ప్రకటన విడుదలైంది. ఈ సందర్భంగా తాడేపల్లిలోని తమఅధినేత రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిసి సందీప్ కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు,పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జి గుడాలశ్రీహరి గోపాలరావు (గోపీ) యలమంచిలి మండల కన్వీనర్ ఉచ్చుల స్టాలిన్ బాబు తదితరులు సందీప్ కు అభినందనలు తెలిపారు.

# 2న చింతలపూడిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణలో భాగంగా జూన్, 2వ తేదీ సోమవారం చింతలపూడి లో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు అందరూ తప్పని సరిగా హాజరు కావాలన్నారు. ఈ విషయంలో ఎటువంటి మినహాయింపు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.అదేవిధంగా జిల్లా రెవెన్యూ అధికారి వారు , వివిధ శాఖలకు చెందిన రెండవ స్థాయి అధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులను యధావిధిగా ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు యధావిధిగా మండల,డివిజనల్, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు,డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు.



# పొగాకు సాగులో విప్లవాత్మక మార్పులు అవసరం

## - ఐకార్ - నిర్కా డైరెక్టర్ డా.మాగంటి శేషు మాధవ్



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** ఐకార్ – జాతీయ వాణిజ్య పంటల పరిశోధన కేంద్రం నిర్క్–జీలుగు మిల్లి ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐకార్ – నిర్కా డైరెక్టర్ డాక్టర్. మాగంటి శేషు మాధవ్ మాట్లాడుతూ పొగాకు సాగులో ఉత్తమ నాణ్యత, అధిక దిగుబడికి ఉత్తమ యాజమాన్య పద్ధతిలో పొగాకు బారన్ ల నిర్వహణ గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా జీలుగుమిల్లి పరిశోధన కేంద్రంలో ,కొడవటి వాసుదేవ రావు పొగాకు క్షేత్రం లో ఐకార్, నిర్కా, లోకల్ ఏమినెంట్ గ్యాస్ టెక్నాలజి సంయుక్తంగా అభివృద్ధి చేసిన గ్యాస్ ఆధారిత పొగాకు బారన్ పనిచేయు విధానాన్ని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో రైతులు డైరెక్టర్ కృషిని కొనియాడి గ్యాస్ ఆధారిత క్యూరింగ్ టెక్నాలజీ ఆవిష్కరణకు కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో లోకల్ సంస్థ జనరల్ మేనేజర్ లోకల్ సంస్థ చీఫ్ మేనేజర్ లలిత, పొగాకు బోర్డు ఎక్స్టెన్షన్ మేనేజర్ సురేఖ, పొగాకు బోర్డు ఆర్.ఎం ప్రసాద్, ప్రాజెక్ట్ హెడ్ డాక్టర్ కేవెల్ ప్రసాద్, నిర్కా ఆర్ఎస్ హెడ్ డాక్టర్ వై.వి సుబ్బయ్య, టీ. వెంకటేష్ టీ రమేష్, దేవానంద్,పొగాకు బోర్డ్ అధికారులు, ట్రేడ్ ప్రతినిధులు, నిర్కా శాస్త్రవేత్తలు, సిబ్బంది, రైతు సంఘం నాయకులు,అధిక సంఖ్యలో పొగాకు రైతులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జేసి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తాడేపల్లిగూడెం తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మికంగాసందర్శించారు.ఈ సందర్భం గా ఆయన సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు, రికార్డులను పరిశీలించారు. జూన్21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా కార్యక్రమంలోభాగంగాతాడేపల్లిగూడెం మండలం లో రిజిస్ట్రేషన్లు నమోదు శాతం తక్కువ కావడంపై స్థానిక ఎంపీడీవోను కారణములు అడిగి తెలుసుకున్నారు. రానున్న రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్ శాతం పెంచి యోగ చేయడం వలన కలిగే ఆరోగ్య సూత్రాలను ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ఎక్కువగా శాతం ప్రజలు పాల్గొనేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఖతీఫ్ కౌసర్ భాను, తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, ఎంపీడీవో, తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పనులపై సుదీర్ఘ సమీక్ష

మొదటిపేజి తరువాయి

చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ,వివిధ శాఖల అధికారులు ఈ సమీక్ష కు హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం వికాసితభారత్ 2047 – ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో నిర్వహించే కార్యాచరణ ఇక్కడున్న అధికారుల ద్వారానే జిల్లా పరిధిలోని ఇప్పుడున్న సవాళ్లను అధిగమించి విజయవంతంగా “ వికసిత ఏలూరు జిల్లా గా రూపుదిద్దవచ్చు అనే లక్ష్యంతో సమీక్ష జరిగింది. సమీక్షలో ఉపాధిహామీపథకం మెటీరియల్ కాంపోనెంట్ ప్రస్తుత అమలు తీరు పైన , ప్రతి గ్రామ పరిధిలోని ప్రతి గృహానికి సురక్షిత త్రాగు నీరు ఇచ్చే సంకల్పంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న జల్‌బిజీవన్‌బిమిషన్ అమలు తీరు, గ్రామీణ సడక్‌బియోజన, లాక్ పతి దీదీ, గరీబ్ కళ్యాణ్ అన్నయోజన, పీఎంసూర్యఘర్, కుసుమ్, పీఎం ఆవాసయోజన, పీఎం విశ్వకర్మ యోజన, పీఎం స్వనిధి వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుతో పాటు,ద్వారక తిరుమల, కొల్లేరు పర్యాటక రంగం,మత్స్య సంపద అభివృద్ధి తదితర అంశాల పైన జిల్లా జాయింట్ కలెక్టర్ ,అధికారులతో సమీక్ష చేయడం జరిగింది. 2019 – 2020 నుండి 2024 – 2025 మధ్య జిల్లాలో కేంద్రప్రభుత్వ సబ్సిడీ ద్వారా 18.70 మెట్రిక్ టన్నుల యూరియా అందించడం జరిగింది. ఈ సంవత్సరాలకు సంబంధించి జిల్లాకు కేంద్ర ప్రభుత్వం యూరియ పైన 7,364 కోట్ల రూపాయల సబ్సిడీ ఇచ్చిందన్నారు. 2024 – 25 సంవత్సరంలో ఉపాధి హామీ 120 లక్షల పనిదినాలు బడ్జెట్ అయితే జిల్లాలో 123.69 లక్షల పనిదినాలు పూర్తి చేయడం జరిగింది. మెటీరియల్ కాంపోనెంట్ 31 మార్చి 2025 వరకు 149.15 కోట్ల వరకు వినియోగం చేసుకునే అవకాశం ఉన్న 60.60 కోట్లు మేరకు వాస్తవ వ్యయం జరిగింది, ఈ అంశంలో జిల్లా అధికారుల అలసత్వం వల్ల 88.55 కోట్ల మేరకు మెటీరియల్ కాంపోనెంట్ వినియోగంలో నష్టం జరిగింది. అంచనాలకు మించి వేతనాల కోసం 312.29 కోట్లు మేరకు వినియోగం జరిగింది. గత 5 సంవత్సరాలు ఉపాధి హామీ మెటీరియల్,లేబర్ కాంపోనెంట్ బడ్జెట్ ,వాస్తవంగా చేసిన ఖర్చు చేసిన వివరాలను,నిధులను నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేసిన వివరాలు ఇవ్వమని అధికారులను దినకర్ ఆదేశించారు. గత 5 సంవత్సరాలలో మెటీరియల్ కాంపోనెంట్ వ్యయం ద్వార కల్పించిన ఆస్తుల నాణ్యత ,నిబంధనలకు విరుద్ధంగా చేసిన వ్యయం పైనా విచారణ చేయమని జిల్లా కలెక్టర్ కు చెప్పడం జరిగింది. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ లో నివసిస్తున్న ప్రజలకు త్రాగు నీటి సరఫరా కోసం 3.46 కోట్లు కేటాయించగా, 6482 గృహాలకు నీటి సరఫరా కోసం 2.96 కోట్లను మంజూరు చేయగా 4,550 గృహాలకు మాత్రమే పూర్తి చేశారు. మిగతా 50 కోట్లతో పోస్టల్ కాలనీలో పార్క్ అభివృద్ధి చేశారని అధికారులు తెలిపారు.మరో 1.61 కోట్ల రూపాయలతో ఆర్ ఆర్ పేట పార్క్, రాజీవ్ గాంధీ పార్క్ ,ఎస్ఆర్ఎం పార్కలను అభివృద్ధి చేశారని అధికారులు తెలిపారు.అలాగే అమృత్ 1.0 ఫేజ్ 2 లో 3.8 కిమీ పంప్ లైన్ 5.23 కోట్ల వ్యయంతో పూర్తి అయ్యింది. 37.48 కోట్ల రూపాయల వ్యయంతో 5 ఎంఎల్డీ ఎస్టీపీ పూర్తి అయ్యింది, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నెట్వర్క్ 85శాతం పూర్తి అయ్యిందని లంకా దినకర్‌కు అధికారులు వివరించారు.

# పేదల సంక్షేమానికి ప్రాధాన్యత

మొదటిపేజి తరువాయి

ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అపార అనుభవం, పరిపాలనా ధక్షతతో రాష్ట్రాని గాడిలో పెడుతూ పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పకుండా పెన్షన్ పెంచి అందచేస్తున్నామని అన్నారు పెన్షన్ మొత్తాన్ని 2 వేలనుండి 3 వేల రూపాయలకు పెంచడానికి గత ప్రభుత్వానికి 5 సంవత్సరాల సమయం పడితే తాము 10రోజుల్లో ఎన్టీఆర్ భరోసాపెన్షన్ మొత్తాన్ని 3వేల నుండి4 వేల రూపాయలకు పెంచామన్నారు. ప్రతీ నెల మొదటి వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6వేలు, కిడ్నీ ఇతర వ్యాధి గ్రస్తులకు రూ.10 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు అత్యధిక మొత్తంలో ఇచ్చినమాట ప్రకారం పింఛన్లు అందించి ఆకుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా నిలుస్తున్నారన్నారు. మంత్రి వెంట మండల అభివృద్ధి అధికారి,ఇతర ప్రభుత్వ అధికారులు ,తెలుగుదేశం కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యం జరిగితే సహించేది లేదు

మొదటిపేజి తరువాయి

అన్నారు. దీనివలన నిర్మాణం జరిగిన గృహాలు సైతం పాడయ్యే దశకు చేరుకోవడంతో మళ్లీ వాటిని సరిదిద్దుతున్నామన్నారు. పూర్తి కావాల్సిన గృహాల్లో 50శాతం జూన్ నెలాఖరు నాటికి పూర్తి కావాలని లక్ష్యంగా పెట్టుకున్న పనుల్లో జాప్యం జరుగుతుందని, దీనిపై సంబంధిత అధికారులు ఏజెన్సీలకు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. టిడిపి ప్రభుత్వంలో పూర్తయిన గృహాలను జగన్ ప్రభుత్వం బ్యాంకులో తాకట్టు పెట్టి లబ్ధిదారుల నెత్తిన అప్పు పెట్టిందని, బ్యాంకు నుంచి పొందిన 5వేల కోట్ల రూపాయలను దారి మళ్లించింది అన్నారు. టిడ్కో గృహాలతో పాటు మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి చేసి అభివృద్ధిలో పాలకొల్లును ఆదర్శంగా నిలుపుతానని మంత్రి రామానాయుడు తెలిపారు. అంతకుముందు హిందూ స్మశాన వాటిక అబ్దుల్‌కలాం,రామగుండం ఉద్యా నవనాలు, బొండాడ వెంకటరాజు గుప్తా,ఎన్టీఆర్ కళాక్షేత్రం, పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనం, నరసాపురం ప్రధాన కాలువపై కాలిబాట వంతెన నిర్మాణ పనులను మంత్రి రామానాయుడు పరిశీలించారు. ఆయా పనుల్లో సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, వివిధ శాఖల డిఇలు, ఏఈలు, నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి బాబు, కర్నేన గౌరు నాయుడు,.కోడి విజయ భాస్కర్, పొట్నూరి శ్రీనివాస్, బిరుదుకోట శేఖర్, మల్లంపల్లి పకీర్ బాబు, ధనాన్ని సూరి ప్రకాష్, బేరం శ్రీరామచంద్రమూర్తి, మండ అవినాష్, కొల్లు పవన్, బందెల భాస్కరరావు, పీతల శ్రీనివాస్, తులా రామలింగేశ్వరరావు, విన్నకోట గోపి, పినిశెట్టి శ్రీనివాస్, ఉన్నమట్ల కబర్ధి, జక్కంపూడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా

# పింఛన్లు పంపిణీ

మొదటిపేజి తరువాయి

అన్నారు. 1/12/2023, నుండి 31/10/2024 కాలంలో పెన్షన్ తీసుకుంటూ చనిపోయిన భర్త పెన్షన్ పెండింగ్ ను భార్యకు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో సుమారు మూడువేల మందికి ఈనెల 12వతేదీన పెన్షన్ బకాయిలను అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. అనంతరం తాడేపల్లిగూడెం మెయిన్ కెనాల్ లో కొనసాగుతున్న పూడికి తీత పనులను జిల్లా ప్రత్యేక అధికారితోకలిసి జిల్లాకలెక్టర్, శాసనసభ్యులు పరిశీలించారు. తొలుత స్థానిక మిలిటరీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఖతీబ్ కౌసర్ భానో, డిఆర్‌డిఎ పిడిఎం ఎస్ ఎస్ వేణుగోపాల్,ఐసిడిఎస్ పిడి బి.సుజాతరాణి, కమిషనర్ఎం.ఏసుబాబు,ఏపీఓ పి.మురళీకృష్ణ, తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు వ్యతిరేకంగా సంతకాలు సేకరణ

– వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**కైకలూరు,మేజర్‌న్యూస్** : స్థానిక కైకలూరు తాలూకా సెంటర్లో నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పొగాకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ మరియు పత్రికా ఆవిష్కారణ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చాలా మంది పొగాకు వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. పొగ తాగే వారికే కాకుండా వారి చుట్టూ ఉన్న వారిని కూడా ప్రభావితం చేస్తోంది అని,దీంతో వారు కూడా అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. అయితే చాలా మందికి పొగాకు వల్ల వచ్చే ప్రమాదల అవగాహనలేక పోవడం వల్లే వ్యాధుల బారిన పడుతున్నారని, ఈ రోజున, ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు,వ్యక్తులు పొగాకు ఉత్పత్తులపై అధిక పన్నులు, పొగ రహిత బహిరంగ ప్రదేశాలు,పొగాకు ప్రకటనలపై నిషేధం వంటి బలమైన పొగాకు నియంత్రణ చర్యల చేపడుతున్నామని అన్నారు, నవజీవన్ సంస్థ చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం నేను పొగాకుకు వ్యతిరేకిని అని మొదటి సంతకం చేశారు. అనంతరం నవజీవన్ బాల భవన్ లీలావతి మాట్లాడుతూ నికొటిన్ వల్ల చాలామంది సిగరెట్కి అలవాట వుతున్నారు. అయినప్పటికీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నూజివీడు లో నవజీవన్ సంస్థ బోస్కో డి అడిషన్ సెంటర్ ఏర్పాటు చేశామని ఈ సేవలను ఉచితంగా అందిస్తున్నాము అని అన్నారు.అనంతరం ఎస్సై వెంకట్ కుమార్ మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలంటే పొగాకు వినియోగాన్ని నియంత్రించేలా ప్రత్యక్ష కార్యాచరణ ఉండాలని ప్రపంచవ్యాప్తంగా దేశాలు నిర్ణయించాయి అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వరరావు, ప్రజలు ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి 39 రేషన్ షాపుల్లో సరుకులు పంపిణీ

**ముదినేపల్లి ,మేజర్ న్యూస్** : ఎన్డిఎ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరానికి గత ప్రభుత్వ విధానంలో ఉన్న రేషన్ సరపరాకు స్వస్తి పలికి నూతన విధానంలో రేషన్ సరుకుల పంపిణీకి సర్వం సిద్ధం అయ్యింది. ముదినేపల్లి మండలంలో మొత్తం 39 రేషన్ షాపులు ఉన్నాయి. 19 వేల 656 మంది రేషన్ కార్డు లబ్ధిదారులున్నారు. నేటి నుండి ఉదయం 8 గంటలకు రేషన్ షాపులు తెరవబడి 12 గంటల వరకు , సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు రేషన్ షాపులు పనిచేస్తాయని , 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకు రేషన్ సరఫరా జరుగుతుందని తాహసిల్దార్ పవన్ కుమార్ తెలిపారు. బియ్యం, పంచదార మాత్రమే సరఫరా జరుగుతుందని , సుమారు 900 మంది వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ సరఫరా జరుగుతుందని తాహసిల్దార్ వివరించారు.

## 2న కూచింపూడి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**పెదవేగి,మేజర్ న్యూస్** : పెదవేగి సెక్షన్ పరిధిలో ఉన్న 33/11 కెవి కూచింపూడి సబ్ స్టేషను పరిధిలో ఆర్‌డిఎస్ఎస్ పథకం పనుల నిమిత్తం ఈ నెల 2వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధికారి కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.కనుక కూచింపూడి సబ్‌స్టేషన్‌పరిధిలోగల కూచుంపూడి, న్యాయంపల్లి,గోవిందరాజుగూడెం పరిసర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని,కనుక వినియోగదారులు సహకరించవలసినదిగా కోరారు.

## శాఖా గ్రంథాలయంలో కొనసాగుతున్న తరగతులు



**నరసాపురం,మేజర్‌న్యూస్** :ప్రథమశ్రేణిశాఖా గ్రంథాలయంలో వేసవిజ్ఞానతరగతులు కొనసాగుతున్నాయి. శనివారం పిల్లల చేత పుస్తక పఠనం, చదవడం మాకిష్టం కార్యక్రమం వారి చేత కథలు చెప్పించడం పుస్తక సమీక్ష నిర్వహించారు.హిందీ క్లాసులు, జీకే క్లాసులు , పాటలు పద్యాలు,పొడుపు కథలు డాన్స్ క్లాసులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమ్మాజీ, సుధీర్ మోహన్, సత్యనారాయణ, ఆత్మూరి రమ, సూర్యం బాబు, జీవన్,విక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలను గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమారి పర్యవేక్షించారు.

# న్యాయ సేవాధికార సంస్థ సేవలపై అవగాహన






**ఏలూరు,మేజర్ న్యూస్** : రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్, ప్రజా ప్రయోజన సేవల శాశ్వత లోక్ అదాలత్ చైర్పర్సన్ ఏ.మేరీ గ్రేస్ కుమారి శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనమునందు పారా లీగల్ వాలంటీర్లకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఎల్.ఎ.డి.సి. మరియు శాశ్వత లోక్ అదాలత్ సిబ్బందికి శాశ్వత లోకాదాల,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ల నాణ్యమైన సేవలను అందిచడానికి తీసుకోవలసిన చర్యలు పైన అవగాహన సదస్సును నిర్వహించారు.

ఈ సందర్భంగా శాశ్వత లోక్ అదాలత్ చైర్పర్సన్ మేరీ గిరీష్ కుమార్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు త్వరితగతిన న్యాయమైన సేవలను అందించడానికి సిబ్బందితోపాటు పారా లీగల్ వాలంటీర్లు కూడా అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

రవాణ, పోస్టల్, బ్యాంకింగ్, విద్య, వైద్య, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్, ఉపాధి హామీ, రియల్ ఎస్టేట్ మొదలైన సేవలలో లోపం జరిగిన శాశ్వతలో పదాలతో సంప్రదించవచ్చని సూచించారు.

కక్షిదారులు నేరుగా లేక పారా లీగల్ వాలంటీర్ల ద్వారా కూడా తమ అర్జీలను సమర్పించుకోవచ్చని దీనికి ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని తెలియజేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జూలై 5వ తేదీ నిర్వహించి జాతీయ లోక్ ఆదాలత్ నందు కేసుల రాజీ కోసం ప్రతిరోజు శాశ్వత లోక్ అదాలత్ ఛైర్పర్సన్ మధ్యవర్తిత్వ నిర్వహించి కేసుల రాజీ కోసం కృషి చేస్తున్నారని,ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం కోసం సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని సమస్యలను నేరుగా కానీ 15100 ద్వారా గాని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని తద్వారా సమయం డబ్బు ఆదా అవుతుందని సూచించారు.

## పెన్షన్‌లు పంపిణీ చేసిన టిడిపి ఇంచార్జ్ రామరాజు



**మొగల్తూరు,మేజర్‌న్యూస్** : మండలంలోని ముత్యాలపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు శనివారం లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటో తారీకు ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా అందించేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, నరసాపురం పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, బొల్లా నారాయణ విఠల్ (చంటి) తిరుమాని భాస్కరరావు, కొల్లాటి బాలకృష్ణా, కొల్లాటి ములస్వామి, కొల్లాటి పెంటయ్య,నాగిడి రాంబాబు,పెదసింగు నాగేశ్వరరావు, దొంగ శ్రీను, బంధన విజయకుమార్,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తెల్లవారుజాము నుండే పెన్షన్లు పంపిణీ : కమిషనర్



**నర్సాపురం,మేజర్‌న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం తెల్లవారుజామున నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య తెలిపారు. స్వయంగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను కమిషనర్ పంపిణీ చేశారు. శ్రీహరి పేట, పొన్నపల్లి, కొండలమ్మ గుడి, ఎన్టీఆర్ కాలనీ,వివర్స్ కాలనీ తదితర వార్డుల లో ఇంటికి వెళ్లి పెన్షన్ అంద చేశారు.వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మంచి నీటి సమస్య, డ్రైనేజీ సమస్య, వీధి లైటింగ్ తదితర విషయాలపై ఆరా తీశారు. మున్సిపాలిటీ నుండి ఏ విధమైన సమస్య ఉన్నా తెలియజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పెన్షన్ గుమస్తా ఆకుల సాయి, సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పండగ



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్**: ఒకరోజు ముందుగా పెన్షన్లు పంపిణీ చేయడం అవ్వ తాతలకు ఎంతో ఆనందం కలిగించిందని మండల టిడిపి పార్టీ అధ్యక్షులులంక సత్యనారాయణ అన్నారు.మండలంలోని జి.కొత్తపల్లి గ్రామంలో ఒకరోజు ముందుగా సామాజిక భద్రత పించన్ల పంపిణీ ఆయన చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జి.కొత్తపల్లి క్లస్టర్ ఇన్చార్జి, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేగంటి రాంబాబు,మండల యువ నాయకులు మొగతడకల ఓం ప్రకాష్ చౌదరి, మండల నాయకులు రేగంటి వెంకటేశ్వరరావు,గ్రామ సర్పంచ్ కస్సే శ్రీహరి రావు, సిహెచ్ పోతేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బంగారం,పీహెచ్ పోతేపల్లి గ్రామజనసేన అధ్యక్షులు గాజులగణేష్,పాతూరిసహృదయ,నాదెళ్లవెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

# ప్రతి కౌలు రైతు పంట సాగుదారు హక్కు పత్రం పొందాలి



## - జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

**పెంటపాడు,మేజర్‌న్యూస్ :** పెంటపాడు మండలం పత్తిపాడు గ్రామ సచివాలయం వద్ద పంట సాగుదారు హక్కు పత్రం షరతులపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పంట సాగు చేసే రైతులు తప్పనిసరిగా పంట సాగుదారు హక్కు పత్రం పొందాలన్నారు. తద్వారా పంటరుణము, పంట భీమా,ఇన్పుట్ సబ్సిడీ, పంట నష్టము పొందడానికి వీలవుతుందని స్పష్టం చేశారు. ప్రతి కౌలు రైతుకు పంట సాగుదారు హక్కు చట్టము 2019 లోబడి కొన్ని షరతులు వర్తిస్తాయన్నారు. ఈ చట్టము క్రింద ఎవరేని న్యాయనిర్ణయ అధికారి ముందు భూ యజమానికి వ్యతిరేకముగా భూమిపై హక్కును క్లైమ్‌చేసుకోవడానికి లేదా సమర్ధించుకోవడానికి సాక్ష్యంగాఈకార్డును ఉపయోగించకూడదని తెలిపారు. ఈ కార్డును ఉపయోగించి రెవిన్యూ అధికారి పట్టాదారుని భూమిపై హక్కుని ఎట్టి పరిస్థితుల్లో బదలాయించకూడదన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు తదితర ఆర్ధికసంస్థలు ఈ కార్డుదారునకు ఇచ్చిన పంటరుణమును తిరిగి వసులు చేసుకొనుటలో ఫలసాయముపై మాత్రమే హక్కును కలిగిఉంటారని, భూమిపై హక్కును కలిగి ఉంరన్నారు.

గ్రామ సచివాలయము భూ యజమానికి, సాగు రైతుకు మధ్య ఈ చట్టము అమలులో అనుసంధానకర్తగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం ఆర్డిఓ కతీబ్‌కౌసర్ భానో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, ఏడిఏ పి. మురళీ కృష్ణ, ఎంఏఓ కె.పార్థసారథి, పెంటపాడు ఇంచార్జ్‌తహసిల్దార్ బి.సీతారత్నం, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత

## సిఐ రవి కుమార్



**కైకలూరు,మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ వి రవికుమార్ పోలీసు సిబ్బంది సామూహిక యోగాసనాల సాధన కార్యక్రమం నిర్వహించారు. ఈయోగాంధ్ర వేడుకల్లో ఇన్స్పెక్టర్ వి రవికుమార్ యోగా ప్రాముఖ్యతను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మే 21నుండి జూన్ 21 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర వేడుకలలో భాగంగాఈకార్యక్రమం నిర్వహించినారు. యోగా కేవలం శారీరక వ్యాయామం కాదని,మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. నిత్యం ఒత్తిడికి లోనయ్యే పోలీసు సిబ్బందికి యోగా ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పరిస్థితుల్లో యోగాకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ప్రపంచవ్యాప్తంగా దీనిని ఆచరిస్తున్నారని యోగా సాధన ఒత్తిడి, ఆందోళనల నుండి ఉపశమనం కలిగించి, ప్రతి ఒక్కరూ మానసికంగా, భౌతికంగా దృఢత్వం కలిగి ఉండటానికి సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఎస్సైలు శ్రీనివాస్, వెంకట్ కుమార్, కలిదిండి ఎస్ఐ వెంకటేశ్వరరావు రూరల్ ఎస్సైరాంబాబు,మండవల్లి ఎస్ఐ రామచంద్ర రావు,ముదినేపల్లి ఎస్సై వీరభద్రరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి నెల దివ్యాంగురాలికి పెన్షన్ అందజేస్తున్న మంత్రి నిమ్మల

**యలమంచిలి,మేజర్‌న్యూస్ :** మండలంలోని మేడపాడు గ్రామంలో అన్నమాట ప్రకారం ఓ దివ్యాంగురాలికి. పెన్షన్ అందజేస్తూ దివ్యాంగుల పట్ల ఆయన తనకున్న దాతృత్వాన్ని చాటుకున్నారు. మంత్రి డాక్టర్ నిర్మల రామానాయుడు. పాలకొల్లు నియోజకవర్గం లో 2024 ఎన్నికల ప్రచారంలో రాబోయే మన ప్రభుత్వంలో ఆ వికలాంగురాలికి పెన్షన్ ఇప్పిస్తానని మంత్రి హామీఇచ్చారు. అయితే ప్రభుత్వం పెన్షన్ మంజూరుచేసే వరకు అన్న మాట ప్రకారం ప్రతినెల రూ. 5000లు అందించేలా చర్యలు చేపట్టారు. మేడపాడులో ఆ దివ్యాంగురాలి కి కూటమి నాయకులు రూ.5వేల పెన్షన్ సొమ్మును అందజేశారు. రాష్ట్ర జలవనుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చేస్తున్న చేయూత కి జీవితాంతం రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులంతా సంతోషాన్ని వ్యక్తపరిచారు.



# పంట సాగులో సాంకేతికత జోడించాలి

## : జెసి రాహుల్ కుమార్

**ఉండి,మేజర్‌న్యూస్:** రైతులు పంటల సాగులో వినూత్నంగా ఆలోచించి వ్యవసాయంలో సాంకేతికను అందిపుచ్చుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఉండి మండలం పాందువ్వ గ్రామంలో ఉండి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ఆయనముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖరీఫ్ సాగు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పంట సాగు సాంకేతిక వినియోగం, ఎరువుల వాడకం, తదితర అంశాలను వివరించారు. వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం జిల్లాలో జూన్ 12వ తేదీ వరకు ప్రతిరోజు 3గ్రామాలలో నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో శాస్త్రవేత్తల బృందాలు పాల్గొని పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉండికెవికెఅధికారి ఎన్.మల్లికార్జున



రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు,ఏడిఏ కెఎస్ఎస్.శ్రీనివాసరావు,ఎంఏఓ సంధ్య, శాస్త్రవేత్తలు డా.పి.వినయ లక్ష్మి, డా.కె.మనోరమ, డా సహదేవ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ శ్యామ,జిల్లా వనరుల కేంద్రం అధికారి, పాదువ్వ, కంద్రిక, ఆరేడు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కిషోర బాలికలు శ్రద్ధగా చదువుకోవాలి

## - జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్యకుమారి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** శనివారం తాడేపల్లిగూడెం మండలం వెంకటరామన్నగూడెంలోని చిల్డ్రన్ హోమ్ ను రాష్ట్ర మహిళ శిశు సంక్షేమం,దివ్యాంగుల,వయోవృద్ధుల శాఖ సెక్రటరీ మరియు పశ్చిమగోదావరిజిల్లా ప్రత్యేకఅధికారి ఎ.సూర్యకుమారి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బాలికలు ఏవిధంగా చదువుతున్నారు, వారికి అందుతున్న పౌష్టికాహారం, వైద్య సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి వారంలో రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయని,ఈ శిక్షణ కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న అంశాలను వారు అడిగి తెలుసుకున్నారు. కిషోర బాలికలు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని హితవు పలికారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పౌష్టికాహారం తీసుకున్నప్పుడే శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేస్తేనే అనుకున్న గమ్యానికి చేరవచ్చు అన్నారు. చదువుద్వారా ఉన్నత స్థానానికి ఎదిగినట్లయితే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందిఅన్నారు. ఈ సందర్భంలో ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, ఎమ్మార్వో ఎం సునీల్ కుమార్, తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా : 16 మందికి గాయాలు



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** జాతీయ రహదారిపై రాజ మండ్రి నుండి హైదరాబాద్ కు వెళుతున్న ఇంటర్ సిటీ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు నాగ హనుమాన్ ఆయిల్ ఫ్యాక్టరీ వద్దకు వచ్చేసరికి అదుపుతప్పి విజయవాడ రోడ్డు నుండి దాటుకొని రాజమండ్రి రోడ్డులోకి వచ్చి వంతెనపై ఉన్న పూల కుండీలను ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో ప్రస్తుతానికి 16 మంది క్షతగాత్రులను గుర్తించారు. స్థానిక పోలీసులు హైవే పెట్రోలింగ్ సిబ్బంది. 108 సిబ్బంది క్షతగాత్రులను బస్సు నుండి బయటకు తీశారు. క్షతగాత్రులను మూడు అంబులెన్సులలో ఏలూరు సర్వజనాస్పత్రికి తరలించారు. వారికి సిబ్బంది చికిత్స అందిస్తున్నారు. బస్సు బోల్తా పడిన సమయంలో బస్సు కింద ఒక ప్రయాణికుడు చిక్కుకున్నట్లు తెలుస్తుంది. క్రేన్ సహాయంతో బస్సును తిరిగి పైకి లేపేందుకు ట్రాఫిక్‌ని క్లియర్ చేసేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఆసుపత్రికి చేరుకున్న క్షతగాత్రులలో 19 ఏళ్ల యువతి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం.

# 4న ట్రాన్సజెండర్ల రైస్ కార్డుల జారీకి ప్రత్యేక కేంద్రం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ట్రాన్సజెండర్స్ రైస్ కార్డుల జారీకిజూన్,4వ తేదీన జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటుచేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి చెప్పారు. ఈ కేంద్రంలో ట్రాన్సజెండర్స్ కు రైస్ కార్డులు, ఆధార్ కార్డులు జారీ, ఆధార్ కార్డులో మార్పులు, రైస్ కార్డులో కుటుంబ సభ్యులు మార్పులు, చేర్పులు, ఆధార్ కార్డులో చిరునామా, తదితర మార్పులు చేస్తారని, ట్రాన్సజెండర్స్ ఈ కేంద్రం ద్వారా అందించే సేవలు వినియోగించుకోవాలని జేసీ ధాత్రిరెడ్డి చెప్పారు.

# పి-4 ప్రభుత్వ లక్ష్యం మొదటిసారిగా నెరవేర్చిన మంత్రి పార్థసారధి

**– సమస్యలు ఆలకిస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ అధికారులకు ఆదేశాలు**



**ఆగిరిపల్లి,,మేజర్‌న్యూస్ :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. శనివారం ఆగిరిపల్లిలో పర్యటించిన రాష్ట్ర మంత్రికొలుసు పార్థసారధి గ్రామంలోపలు కుటుంబాలను స్వయంగా కలుసుకొని వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రిదృష్టికి వచ్చిన పలు సమస్యలపై పరిష్కారంకోసం సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తగు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరి నుంచి గ్రామస్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ పేదల సమస్యల పరిష్కారంకు కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమకు గతంలో టిడిపి ప్రభుత్వం సమయంలో పేదలకు స్థలాలు మంజూరు చేశారని ,వాటిల్లో కొంతమంది ఇళ్ళు నిర్మించుకున్నారని, కొంతమంది ఇల్లు ప్రారంభదశలో ఉండగా, తదనంతరం వచ్చిన వై.ఎస్.ఆర్.సిపి నాయకులు సదరు ఇళ్లకు బిల్లులు చెల్లించలేదని,ప్రారంభ దశలో ఇళ్ల ఉన్నవాటిని కూడా నిర్మాణ పనులు పూర్తి చేయనివ్వలేదన్నారు. తమ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ సమస్య రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉందని,తాను ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, సదరు బిల్లులు చెల్లింపులకు, ప్రారంభ దశలో ఉన్న ఇళ్లకు కొత్త ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. గ్రామంలో స్వంత ఇల్లు లేని పేదల వివరాలు తనకు సమర్పించాలన్నారు. ఈ , మార్చి నుండి కేంద్ర ప్రభుత్వం పేదల ఇళ్ల యూనిట్ కాస్ట్‌ను 4లక్షల రూపాయలకు పెంచుతుందని, ఆ సమయంలో ఇళ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు.కొంత మంది ఇంటి పట్టాలు సమస్య గురుంచి తెలియజేయగా త్వరలో మీ సమస్య తీరుస్తానని మాట ఇచ్చిన మంత్రి, కొంతమంది విద్యుత్ బిల్లులు అధికంగా వచ్చాయని మంత్రి దృష్టికి తీసుకొని రాగా వెంటనే విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ తో మాట్లాడి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించిన మంత్రి, కొంత మంది వృద్ధాప్య పింఛన్లు ఇప్పించాలని కోరగా అర్హులైన వారందరికి పింఛన్లు మంజూరు చేయాలని ఆదేశించారు.

# శక్తి యాప్ ద్వారా మహిళలు,విద్యార్థినులకు భద్రత

**– మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు వెల్లడి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థిని, మహిళా తమ ఫోన్లలో శక్తి యాప్‌ను తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేసుకుని, ఆపద సమయాల్లో పోలీసుల సహాయాన్ని పొందాలని శక్తి టీమ్ ఇన్‌చార్జ్, సీఐ ఎం.సుబ్బారావు సూచించారు. ఏలూరు నగరంలోని సీ–డాప్ స్కిల్ కాలేజీలో శనివారం శక్తి యాప్‌పై ప్రత్యేకఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థినులకు శక్తి యాప్ ప్రాముఖ్యతపై సమగ్ర అవగాహన కల్పించారు.

ఈ సందర్భముగా సీఐ ఎం.సుబ్బారావు మాట్లాడుతూ, నేటి ఆధునిక కాలంలో మహిళలు, విద్యార్థినుల భద్రత అత్యంత ముఖ్యమని, ఇందుకోసం పోలీసులు అనేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. శక్తి యాప్ అనేది అలాంటి ఒక వినూత్న కార్యక్రమం అని, దీని ద్వారా ఆపదలో ఉన్నవారు కేవలం ఒకబటన్ నొక్కడం ద్వారా తక్షణమే పోలీసులసహాయం పొందవచ్చని వివరించారు. యాప్‌ను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి,ఎలా నమోదు చేసుకోవాలి, ఆపదసమయాల్లో ఎలా ఉపయోగించాలి అనే విషయాలపై విద్యార్థినులకు ప్రత్యక్షంగా వివరించారు. యాప్‌లోని ఫీచర్లు,వాటి ప్రయోజనాలను క్షుణ్ణంగా తెలియజేశారు .ఈకార్యక్రమం విద్యార్థినులలో శక్తి యాప్ పట్ల మంచి అవగాహన కల్పించిందని,వారి భద్రతకు ఇదిఎంతగానోతోడ్పడుతుందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

# డాక్టర్ సుబ్బారావు సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే బడేటి చంటి





ఏలూరు,మేజర్‌న్యూస్ : సామాజిక స్ఫూర్తితో అవసరార్థులకు సహాయం అందించే విషయంలో వివిధ రంగాల ప్రముఖులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. దాతలు, ప్రముఖుల సేవా కార్యక్రమాలు ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని, దీని వల్ల మరింతమంది తమ దాతృత్వాన్ని, సేవా గుణాన్ని చూపించుకునేందుకు ముందుకు వస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.

స్థానిక రామచంద్రరావుపేటలోని విజయ చర్మవ్యాధుల ఆస్పత్రి అధినేత డాక్టర్ దశిక సుబ్బారావు ఆధ్వర్యంలో ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన 750వ ఉచిత చర్మవ్యాధుల శిబిరాన్ని ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా డాక్టర్ సుబ్బారావు ప్రతిఏటా క్రమం తప్పకుండా ఉచిత చర్మవ్యాధుల శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ వల్ల ఎంతోమంది రోగులకు ప్రయోజనం కలుగుతుందని, అంతేకాకుండా ఇటువంటి శిబిరాలు నిర్వహించాలన్న స్ఫూర్తి ఇతరులలో కూడా పెంపొందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

దాతలు, ప్రముఖులు నిర్వహించే సేవా కార్యక్రమాలు సమాజంలోని ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని, దానివల్ల మరింతమంది చైతన్యవంతులై ఇతరులకు సేవ చేసేందుకు ముందుకు వస్తారని ఆయన అభిప్రాయ పడ్డారు.

డాక్టర్ దశిక సుబ్బారావు మాట్లాడుతూ 36 సంవత్సరాల నుండి తాను వైద్యునిగా సేవలు అందిస్తున్నానని, ఇప్పటివరకు 750 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, 63 వేల మందికి వైద్య సేవలు అందించడంతో పాటు మందులు కూడా ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, పలువురు ప్రముఖులు, వైద్యులు డాక్టర్ జీవనలత, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ సుబ్బారావు సతీమణి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ ధనలక్ష్మికి అభినందనలు



**యలమంచిలి,మేజర్ న్యూస్:** యలమంచిలి మండలం లోని ఏనుగు వానిలంక గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు ఇనుకొండ ధనలక్ష్మి ఇటీవల ఎంపీపీ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం ధనలక్ష్మి రవికుమార్ దంపతులను ఎస్ టి.యు అధ్యక్షులు ఏపీ.పీ. ప్రేమ్ కుమార్ దంపతులుశుభాకాంక్షలు తెలిపారు. మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసిచేసి అభినందనలు తెలిపారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తుల రద్దీ



**పోలవరం,మేజర్‌న్యూస్ :** పట్టిసీమ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ సుదర్శన కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం 5గంటల నుండి స్వామి వారికి పంచామృతాలతో పంచసూక్తపూజలు, వేంకటేశ్వరఅష్టోత్తరం,లక్ష్మీ అష్టోత్తరపూజలు నిర్వహించారు. పోలవరం,గోపాలపురం,తాళ్ళపూడి, దేవరపల్లి, కొయ్యలగూడెం, కొవ్వూరు, నిడదవోలు మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. కోరినకోర్కెలు తీర్చే కోనేటిరాయుడికి 9 శనివారాల మొక్కులను తీర్చుకోవడానికి భక్తులు వివిధప్రాంతాలనుండి అధికసంఖ్యలో తరలివస్తున్నారని, వారికి సామూహికంగా గోత్రనామాలతోపూజలు నిర్వహించినట్లు, సుమారు మూడువేల మందికి పైగా భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించినట్లు ఆలయ అర్చకులు శంకరమంచి వెంకట్రామశర్మ తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహక మహిళలు పులిహోర, చక్కెర పొంగలి ప్రసాదాలు పంపిణీ చేశారు.

# పార్కులో సమస్యలు పరిష్కరించండి : కమిషనర్‌కు వినతి



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని కాటన్ పార్క్ సమస్యలకు నిలయంగా మారిందని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ అంజయ్యకు సిపిఎం పార్టీ బృందం సమస్యలతో కూడిన వినతి పత్రం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ ఈ పార్కులో చిన్న పిల్లలు ఆడుకునే జారుడుబల్లలు బెంచీలు ఉయ్యాలలు వివిధ ఆట వస్తువులు శిధిల వ్యవస్థకు చేరుకున్నాయన్నారు. పిల్లలు జారే బల్లలు బెజ్జాలు ఏర్పడటం వల్ల ఆడుకునే సమయంలో వారు గాయాలకు పాలవుతున్నారన్నారు. ఉయ్యాలు ఒరిగిపోయి పిల్లలు ఆడుకోవటానికి అసౌకర్యంగా ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. పిల్లలు ఆడుకునే ఆట వస్తువులు పాడైపోయి నిరుపయోగంగా పడి ఉన్నమున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. పార్కులో వ్యాయామ పరికరాలు నట్లు స్ప్రింగులు ఊడిపోయి కదిలిపోయి రిపేర్ కు వచ్చినా వాటిని మరమ్మతులు చేయించకుండా సంబంధిత మున్సిపల్ అధికారులు చూచి చూడనట్టు వ్యవహరించడం తగదు అన్నారు. పార్క్ లో గడ్డి చెట్లు పెరిగిపోయి విష సర్పాలు సంచరించడం వల్ల పార్కు వచ్చే ప్రజలుభయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. మున్సిపల్ అధికారులు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కాటన్ పార్కులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పార్కుకు వాచ్మెన్ స్వీపర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నోములకొండ,బూడిద జోగేశ్వరరావు,పొగకు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ చేపల చెరువు తవ్వే ప్రయత్నం విరమించుకోవాలి



**కైకలూరు,మేజర్‌న్యూస్:** కలిదిండి మండలం సానరుద్రవరం శివారు,రుద్రవరం గ్రామస్తులు మా గ్రామాన్ని రక్షించి, మా భూములను కాపాడాలి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో సర్వే నెంబర్ 403/1 నుండి 407/1 వరకు గల భూమి సుమారుగా 25.లు ఎకరాలు 15.21 ఎకరాలు భూమి ఆక్వా లోకిరాగా మిగిలిన భూమి సుమారుగా 10ఎకరాలు ఆక్వా లోకి రాలేదు ఆక్వా లొ ఉన్న భూమి ని అడ్డుపెట్టుకొని ఆక్వా లొ లేని భూమినికుడా కలిపి అక్రమ చేపల చెరువు తవ్వకానికి పాల్పడుతున్నారని వారి ప్రయత్నాలు విరమించుకోవాలని హెచ్చరించారు. అలా లేనియెడల రాష్ట్రావ్యాప్తంగా వున్న దళిత నాయకులను రప్పించి నిరాహార దీక్ష చెప్పడతమని అన్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఈ గ్రామంలో సుమారుగా 150 కుటుంబాలు నివాసముంటున్నారు. సదరు భూమిగల రైతులు వైస్సార్సీపీ కి చెందినవాళ్లు గత ప్రభుత్వం నుండి చెరువు తవ్వకానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ భూమి చెరువులుగా మారితే గ్రామం మొతం మునిగిపోయి ప్రాణానష్టం త్రాగునీటి సమస్య ఏర్పడుతుంది. అంతేకాకుండా జీవనోపాధికి ముప్పు వాటిల్లుతుందని అన్నారు. భూమి తవ్వకం జరిగితే చిన్నపిల్లలనుండి పెద్దవారు దాక అందరం ప్రాణత్యాగం చెయ్యడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. అదేవిధంగా పర్యావరణం దెబ్బతిని ప్రజలకు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆవేదన చెందారు. ఇప్పటికైనా చెరువు తవ్వే ప్రయత్ననాలు మానుకోవాలని కోరారు. ఈ విషయంపై ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## చిన్న వెంకన్న ఆలయానికి వెండి చెంబులు బహుకరణ



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న ఆలయ సేవలలో ఉపయోగించుటకు 10 వెండి చెంబులను భక్తులు అందజేశారు. శనివారం ఉదయం కృష్ణాజిల్లా పెనమలూరు కు చెందిన ముసునూరు బాల మన్మధరావు కుటుంబ సభ్యులు చిన్న వెంకన్న ఆలయానికి విచ్చేశారు.వారు ఈవో ఆఫీసు నందు 2 కేజీలు, 1లక్ష 70వేలు విలువ గల 10 వెండి చెంబులను దేవాలయ ఈవో ఎన్‌వి సత్య నారాయణమూర్తికి అందజేశారు. దాతకు బాండ్ పత్రాలను, స్వామివారి ప్రసాదాలను, అందజేసి ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేసి అభినందనలు తెలిపారు.

## చిన్న వెంకన్న ఆలయ ఉద్యోగి పదవీ విరమణ



ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: చిన్న వెంకన్న ఆలయంలో పలు విభాగాలలోపనిచేసిన రాయపాటి లక్ష్మణ స్వామి ఏఈఓగా అనేకసేవలు అందించారు. ఆయన శనివారం ఉదయం ఉద్యోగ కాలపరిమితి ముగియడంతో ఆలయ సిబ్బంది అధికారులు ఆయనకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలుకగా దేవాలయ ఈవో ఎన్‌వి సత్యనారాయణమూర్తి ఆయన కుటుంబ సభ్యులకు దృశ్యాలువాను కప్పి స్వామివారి చిత్రపటాన్ని ప్రసాదాలను అందించారు. ఈ క్రమంలో ఆలయ సిబ్బంది అధికారులు ఉన్నారు.

## ఎస్వికెపి డిగ్రీ కళాశాలకు రాష్ట్ర స్థాయిలో 12వ ర్యాంకు



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా (ఈడబ్ల్యూ ఇండియా) వారు 2025-26 సంవత్సరానికి గాను ప్రైవేట్ అటానమస్ కాలేజీల నిర్వహణపై చేసిన సర్వేలో పెనుగొండ ఎస్.వి.కె.పి మరియు డాక్టర్ కె.ఎస్.రాజు ఆర్ట్స్అండ్ సైన్సు కాలేజ్ (అటానమస్) రాష్ట్రస్థాయిలో 12వ ర్యాంకు, జాతీయస్థాయిలో 99వ ర్యాంకు సాధించినట్లుకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి. అప్పారావు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో 19 కళాశాలలకు ర్యాంకులు రాగా అందులో మన కళాశాలకు 436 పాయింట్లతో ర్యాంకు రావటం సంతోషంగా ఉందన్నారు. ప్రిన్సిపాల్ నేతృత్వంలో అధ్యాపక,అధ్యాపకేతరసిబ్బంది సహకారంతో కళాశాల జాతీయ మరియు రాష్ట్రస్థాయి ర్యాంకును సాధించినందుకు గాను కళాశాల పాలకవర్గ అధ్యక్షులు తాడి నాగిరెడ్డి, సెక్రెటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ కె.రామచంద్ర రాజు, ట్రెజరర్ వుద్దగిరి లవకుమార్ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

# ధూమపానం ఆరోగ్యానికి హానికరం






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని సెయింట్ జోసెఫ్ దంత కళాశాల వారు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది ర్యాలీ,ఫ్లాష్ మాబ్, పాంప్లెట్స్ పంపిణీ ,నోటి క్యాన్సర్ పరిశీలన శిబిరాలు,స్కిట్లు ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా ఏలూరు పట్టణంలో రైల్వే స్టేషన్ ,బస్టాండ్, కొప్పాక, తంగిలమూడి, ఆదివారపుపేట,ఇతర జన సంసార ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ధూమపానం ఆరోగ్యానికి హానికరం అనే సందేశాన్ని ప్రజలకు చేరవేయటానికి కళాత్మక ప్రదర్శనలు స్కిట్లుగా ఫ్లాష్ మార్పులు విశేష ఆదరణ పొందాయి పబ్లిక్ ప్రదేశాలలో నిర్వహించిన ఫ్లాష్ బాబు పంపిణీ ద్వారా నికోటిన్ వినియోగానికి ప్రత్యామ్నాయము మార్గాలు దూమపానం మానడం వల్ల కలిగే నష్టాలు సమాచారం అందించారు. ఇంకా కొన్నిచోట్ల నోటి పరిరక్షణ పరీక్షలు నిర్వహించి ప్రజల నోటి ఆరోగ్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ ,సెక్రటరీ ఫాదర్ జి మోజెస్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఫెలిక్స్,ప్రిన్సిపాల్ ఎన్ స్లీవరాజు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ,డాక్టర్ అనురాధ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పావని సంధ్య డాక్టర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## శాఖా గ్రంధాలయంలో అభయ అరణ్యం,అడవులపై అవగాహన



**పెదపాడు,మేజర్ న్యూస్ :** పెదపాడు శాఖా గ్రంధాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో శనివారం విద్యార్థిని విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ వేమిరెడ్డి నాగేంద్ర "అభయ అరణ్యం" "అడవులు ఉపయోగాలు"గురించి విపులంగా తెలియపరిచారు. భారతదేశం లో ఎన్నో రకాల వన్యమృగాలు ఉన్నాయి తూర్పు ఆఫ్రికా,దక్షిణ అమెరికా ఖండాల తర్వాత భారత ఉపఖండంలోనే యెన్నో రకాల వన్యమృగాలు ఉన్నాయి మన దేశంలో 14 శాతం భూభాగంలో మాత్రమే అడవులు ఉన్నాయని వివరించారు. పంతులు జోగారావు రచించిన"చిట్టి బాబు చిట్టి కథలు"పుస్తకం నుండి "చిన్నారి చిట్టి ఎలుక సాహసాలు" అనే కథను విద్యార్థులచే చదివించడం, కథలు చెప్పించడం, పుస్తక సమీక్ష చేయించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్‌లో భాగంగా కంప్యూటర్లో బొమ్మలు వేయుట నేర్పించి వారితో బొమ్మలు వేయించడం జరిగింది.ఈ కార్యక్రమములో 30 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో జరిగింది.

## జి.కొత్తపల్లి సొసైటీ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని జి.కొత్తపల్లి గ్రామంలో జి కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ ఆయిల్ అందిస్తూ నడపబడుచున్న ఆధునీకరించి పెట్రోల్ స్టేషన్ ను ప్రారంభించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకాసత్యనారాయణ ఈ కార్యక్రమంలో గోపాలపురం ఏ.యం.సి వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు,జి కొత్తపల్లి క్లస్టర్ ఇన్చార్జి, జి కొత్తపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేగంటి రాంబాబు,మండల యువ నాయకులు మొగతడకల ఓం ప్రకాష్ చౌదరి,మండల నాయకులు రేగంటి వెంకటేశ్వరరావు,జి కొత్తపల్లి గ్రామ సర్పంచ్ కస్సే శ్రీహరి రావు పాల్గొన్నారు.

## పెన్షనర్ల కళ్ళల్లో ఆనందం

: ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆదేశానుసారం 5వ డివిజన్లో నాయకులు,కార్యకర్తలతో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ దారులు ఎంతో ఆనందంతో 4వేలు వృద్ధాప్య పెన్షన్‌గా, 6వేలు అంగవైకల్యం పెన్షన్ గా,10వేలు డయాలసిస్ పెన్షన్‌గా తీసుకంటున్నారని అన్నారు. ఇంటికి భారంగా ఉన్న వారిని కుటుంబ సభ్యులు ఎంతో ప్రేమగా, ఆప్యాయంగా, ఆదరిస్తున్నారంటే దీనంతటికీ కారణం కుటమి ప్రభుత్వం,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ప్రజలు భావిస్తున్నారని దాసరి అన్నారు. ఈకార్యక్రమంలో 5వ డివిజన్ ఇంచార్జ్ దాసరి కామేశ్వరి ఆంజనేయులు ,మన్నెం కృష్ణ, పరసా రాంబాబు, కంపావిటల్,పెదకంశెట్టి దాలిరాజు,ప్రసాద్, మాఊరి గంగాధర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# 21న 50 వేల మందితో యోగాసనాలు : మున్సిపల్ కమిషనర్






**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ :** జూన్ 21 ప్రపంచ యోగ దినోత్సవం పురస్కరించి జరుగుతున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిపాలక సంఘ కమిషనర్ ఏసుబాబు, గుణ్ణం ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న యోగ కేంద్రాన్ని సందర్శించారు. యోగా గురువు బడుగు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యోగా ప్రోటోకాల్‌లో భాగంగా పలు ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయించారు.

అనంతరం కమిషనర్ ఏసు బాబు మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో 11 యోగాసన కేంద్రాలు ఉన్నాయని, అన్ని కేంద్రాలలో నూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరుస్తూ ఆసనాలు చేస్తున్నారని తెలియజేశారు. 21న 50 వేల మందితో తాడేపల్లిగూడెంలో యోగాసనాలు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అందుకు అందరూ సహకరించాలని తెలియజేశారు. గుణ్ణం ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న యోగాసన కేంద్రంలో అన్ని తరగతులకు అన్ని వయసుల వారికి చెందిన యోగసాధకులు అధిక సంఖ్యలో ఉండటం చాలా అభినందనీయమని అన్నారు. యోగసాధకులు దామన్న మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పట్నాల రాంపండు మాట్లాడుతూ యోగసాధకులకు సరైన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నట్లుగాను అందుకు శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, కమిషనర్ ఏసుబాబు వివిధ సంఘాలు నాయకులు దృష్టి పెట్టాలని కోరారు.

యోగ గురూజీ బడుగు చంద్రశేఖర్ మాట్లాడుతూ పది సంవత్సరాల కృషి తాను తన కుటుంబ సభ్యులు అందరూ ఆరోగ్యంగా ఉన్నామని, ఇదే సందేశాన్ని పదిమందికి తెలియ చేయాలనే సంకల్పంతో సుమారు 500 మందితో నడుస్తున్న ఈ కేంద్రానికి కొద్దిగా చోటు కల్పించాలని కమిషనర్ను కోరారు.సుమారు 150 మంది యోగసాధకులు ప్రతిరోజు హాజరవుతూ ఉండగా, ప్రతి గురువారం ఆరోగ్యం కోసం ఉచితంగా రాగి జావా, మొలకెత్తిన విత్తనాలు అందిస్తున్నారని యోగ సాధకులు తెలియజేశారు.

# లైంగిక వేధింపుల నిషేధ చట్టంపై అవగాహన సదస్సు



**పాలకొల్లు, మేజర్‌న్యూస్ :** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ పాలకొల్లు చెర్మన్ , ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్ ) షేక్ జియావుద్దీన్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ అమరావతి ,డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారోటీ ఏలూరు వారి అదేశాల మేరకు ప్యానెల్ న్యాయ వాదులు ,పారా లీగల్ వాలంటీర్స్‌కు పని ప్రదేశలలో మహిళాపై లైంగిక వేధింపుల నిషేధ చట్టం 2013పై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా జడ్జి మాట్లాడుతూ పనిప్రదేశలలో మహిళలపై లైంగిక వేధింపులు నిషేధ చట్టం,ఆవశ్యకతను, లక్ష్యలను, శిక్షలను ప్యానెల్ న్యాయవాదులకు, వాలంటీర్లకు వివరించారు. అంతేకాక ప్రతి ఒక సంస్థ యజమాని మహిళా ఉద్యోగుల రక్షణకు కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని సూచించారు,

అంతే కాక, ప్యానెల్ న్యాయవదులు, వాలంటీర్లు ప్రజలకు సదరు చట్టంపై అవగాహనా కల్పిచాలని, తమ దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులకు తెలియచేసి తగు న్యాయం చేసే బాధ్యత వారిపై ఉందని అన్నారు, ఈ సధస్సు లో ప్యానెల్ న్యాయవాదులైన పి.రవి పూర్ణరవిచంద్ర, ఎం.న్. పల్లవి,పారాలీగల్ వాలంటీర్స్ శర్మ, నాగరాజులు పాల్గున్నారు. ఈ సదస్సులోఅడిషనల్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ వి ఎస్ఎన్ లక్ష్మీ లావణ్య పాల్గొన్నారు,

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**టి.నరసాపురం,మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతలపూడి మండలం బట్టువారి గూడెం గ్రామానికిచెందిన జక్కుల ప్రకాష్ బాబు (21) శనివారం కె జగ్గవరం ఫంక్షన్ కి వెళ్ళాడు. తరువాత రాజు పోతే పల్లి అడ్డ రోడ్డు వైపు నుండి వస్తుండగా రాజు పోతే పల్లి వైపు నుండి వెళుతున్న టాటా ఏసి వాహనం డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ను ఢీకొట్టడంతో ప్రకాష్ బాబు అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని తండ్రి నరసింహా రావు పిర్యాదుతో ఎస్ఐఎం జయబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# క్యాన్సర్ వ్యాధి నివారణకు సరైన అవగాహన అవసరం





**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** క్యాన్సర్ వ్యాధి నివారణకు సరైన అవగాహన అవసరమని అందుకు మీడియా మిత్రులు సహకారం ఎంతో ముఖ్యమని విజయవాడకు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ అండ్ అంకాలజిస్ట్ సిహెచ్.మురళీకృష్ణ (చీఫ్ సర్జికల్ అంకలజిస్ట్) అన్నారు.

తాడేపల్లిగూడెంలో శ్రావణీ అను డయాగ్నొస్టిక్ ల్యాబ్ లో శనివారం జర్నలిస్టుల కోసం ఏర్పాటుచేసిన ఉచిత ఓపీ, పరీక్షల నిర్వహణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తమ్మిశెట్టి రంగ సురేష్ మాట్లాడుతూ క్యాన్సర్ పై ప్రతీ ఒక్కరికీ అవగాహన ఎంతైనా అవసరమన్నారు. మీడియా మిత్రులకు ఉచితంగా ఓపీ, ఇక్కడి ల్యాబ్లో కొన్ని టెస్టులు ఉచితంగా చేసేందుకు కృషిచేసిన డాక్టర్ మురళీకృష్ణ, శ్రావణీ అను డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రొప్రైటర్ వెంకట్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇక్కడ కన్సల్టెన్సీ సెంటర్ నడుస్తున్నంత కాలం మీడియా మిత్రులకు ఓపీ, కొన్ని రకాల పరీక్షలు ఉచితంగా అందజేస్తామని చెప్పారని మీడియా మిత్రులు ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి శీలి రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సరికొండ రవికుమార్ రాజు, ఉపాధ్యక్షులు చింతకాయల దొరబాబు, సహాయ కార్యదర్శి సనపల భాను, సభ్యులు పెద్దొజు మురళీ, కే.రాంబాబు, వెజ్జు రమేష్, బూర్గుల భానుశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గన్నపేటలో నూతన రామాలయ ప్రతిష్ట

### - పాల్గొన్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ బాబ్జి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం రూరల్ మండలం జగ్గన్నపేట గ్రామంలో కోదండ రామాలయం నూతన నిర్మాణం,విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్, భవన,ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జున రావు (బాబ్జి) పాల్గొన్నారు. రామాలయంలో బాబ్జి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ వారు బాబ్జిని తెలుగుదేశం నాయకులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, పరిమి రవికుమార్, వాడపల్లి సుబ్బరాజు, ఎరుబండి సతీష్ పలువురు తెలుగుదేశంనాయకులుపాల్గొన్నారు.వీరిని ముందుగా ఆలయ కమిటీ సభ్యులు, జగ్గన్నపేట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మందాల పాల శ్రీను, పచ్చ నాని, చింత ధర్మరాజు, చింతపల్లి శ్రీను,బొట్ట గణపతి, బొట్టా ప్రసాదు, జగ్గంపేట గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సత్కరించారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పెదపాడు మండలం పునుకొల్లు గ్రామానికి చెందిన నాగ ప్రదీప్ (35) గత కొంతకాలంగా ఏలూరు నగరంలోని సత్రంపాడు ప్రాంతంలో అద్దెకు నివాసం ఉంటున్నాడు. ఇతను భార్య పిల్లలతో కలిసి జీవిస్తున్నాడు. శనివారం రాత్రి ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆర్థిక ఇబ్బందులతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.

## పంచాయతీ కార్మికులకు ట్రెజరీ ద్వారా కనీస వేతనాలు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** పంచాయతీ కార్మికులకు 010 పద్దు, ట్రెజరీ ద్వారా కనీస వేతనాలు అమలు చేయాలని ఏపీ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్- జిల్లా కార్యదర్శి పి కిషోర్, ఏఐటియుసి జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం ఏలూరు మండలం లోని పలు గ్రామాల పంచాయతీ కార్మికులు ఏఐటీయూసీ సంఘంలో చేరిన సందర్భంగా చాటపర్రు నందు కార్మికులతో సమావేశం జరిగింది.ఈ సమావేశంలోపి.కిషోర్, పుప్పాల కన్నబాబు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు010 పద్దు, ట్రెజరీ పద్ధతిలో నెలనెల రెగ్యులర్‌గా జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు. పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు, వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీలో పారిశుధ్య కార్మికులు కరోనా సమయంలో తమ ప్రాణాలు పణంగా పెట్టి సేవలు అందించాలని గుర్తు చేశారు. పంచాయతీ కార్మికులకు సకాలంలో యూనిఫారం, సబ్బులు, చెప్పులు, కొబ్బరినూనె,రక్షణ కొరకు చేతి గ్లౌజులు అందించాలని కోరారు. పంచాయతీ కార్మికులందరూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఐక్యంగా తమ సమస్యల పరిష్కారానికి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమవేషంలో మండలంలోని పలు గ్రామాలు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# ఆక్వా సాగు విరామం,ఛలో అమరావతికి తాత్కాలికబ్రేక్



– ఆక్వా సంఘ అధ్యక్షులు గాంధీ భగవాన్ రాజు

**పాలకొల్లు,మేజర్‌న్యూస్** : జైభారత్ క్షీరా రామఆక్వాసంఘం పిలుపుమేరకు చేపట్టిన ఆక్వా క్రాప్ సాగు విరామం, చలో అమరావతి కార్యక్రమాలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఆ సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు వెల్లడించారు. పాలకొల్లు మండలం చందపర్రు ట్రిపుల్ ఎస్ కళ్యాణ మండపంలో శనివారం జరిగిన ఆక్వా సంఘ రైతుల కార్యవర్గ సమావేశంలో గాంధీ భగవాన్ రాజు పాల్గొని మాట్లాడారు. వచ్చే ఏప్రిల్, మే నెలల్లో పంట విరామం అనుకూలంగా ఉందని రైతులు సూచించారు అన్నారు. మార్చి నాటికి సాగు పూర్తి చేసుకోవాల్సి ఉండన్నారు.మంత్రి నిమ్మల రామానాయుడు సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పూలపల్లిలో జూన్ నెలలో 9,10 తేదీల్లో ప్రారంభించ తలపెట్టిన గృహ వినియోగ అవసరాల కోసం విక్రయించే రిటైల్ దుకాణం సముదాయానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు వస్తారని ఆయనకు వినతి పత్రం అందజేసి ఆపై సమస్యలు పరిష్కరించుకోవడం జరుగుతుందని తెలిపారు. అప్పటికి సమస్యలు పరిష్కారం కాకపోతే చలో అమరావతి తదితర కార్యక్రమాలు యధావిధిగా చేపట్టడం జరుగుతుందని గాంధీ భగవాన్ రాజు వివరించారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు బోనం చినబాబు, వెంకట రంగయ్య నాయుడు, మేక పనింద్ర ప్రసాద్, మేడిది జాన్ డేవిడ్ రాజు, అంగర వరప్రసాద్, భూ పతి రాజు శ్రీనివాస్ వర్మ, పెన్మెత్స సత్యనారాయణరాజు, చంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# అరుంధతి పేటలో పర్యటించిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు

– సిపిఎం ఆధ్వర్యంలో తాగునీటి కోసం మహిళల చేసిన ధర్నాకు స్పందన



**యలమంచిలి,మేజర్‌న్యూస్**: మండలంలోని చించినాడ గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక మహిళలు శుక్రవారం పంచాయితీ కార్యాలయం వద్ద చేసిన ధర్నా కార్యక్రమానికి ఆర్డబ్ల్యూఎస్ మండల అధికార యంత్రాంగం కదిలింది. శనివారం ఉదయం తాగునీటికి తీవ్ర ఎద్దడిని ఎదుర్కొంటున్న అరుంధతి పేటలో ఆర్డబ్ల్యూఎస్ మండల స్థాయి అధికారులు పర్యటించి స్థానికల నుండి తాగునీటి సమస్యను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా స్థానిక వార్డు మెంబర్ తెన్నేటి స్టాలిన్ అధికారులతో మాట్లాడుతూ గత రెండు మూడు సంవత్సరాలుగా అరుంధతిపేట ఏరియాతోపాటు గ్రామంలోని మరికొన్ని ప్రాంతాలలో తీవ్ర తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నామని సమస్యను పరిష్కరించాలని పంచాయతీ పాలకవర్గానికి ఎన్ని సార్లు విన్నవించినా.. పట్టించుకోకపోవడంతో సమస్య తీవ్ర రూపం దాల్చిందని ఇప్పటికైనా అధికారులు ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఆర్డబ్ల్యూఎస్ జేఈ వివి రమణ మాట్లాడుతూ ప్రస్తుతానికి అరుంధతిపేట ఏరియాకు నీరు సరఫరా చేసే సమయంలో గ్రామంలో ఇతర ప్రాంతాలకు వెళ్లే వాల్స్ ను బంద్ చేసి నీళ్లు అందే విధంగా చూస్తామని అతి త్వరలోనే అరుంధతి పేటకు తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ దంగేటి రాజమణి, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది కాంతారావు గ్రామ సర్పంచ్ దంగేటి రాజమణి, పంచాయతీ కార్యదర్శి మాదాసు హరి ప్రసాద్, పంచాయతీ సిబ్బంది తాడి ఏడుకొండలు, పంతకాని సత్యనారాయణ, స్థానిక నాయకులు మొమ్మిడివరపు ఆంజనేయులు, ముస్కూడి జయశ్రీ, ఎస్. మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయం





– పెన్షన్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బడేట, ఆర్టీసీ జోనల్ చైర్మన్ అప్పలనాయుడు

**ఏలూరు,మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందనడానికి ప్రస్తుతం ఇస్తున్న ఫెన్షన్లు ఒక నిదర్శనమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తమకూటమిప్రభుత్వం ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా పెన్షన్ నగదు అందజేస్తోందని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా ఫెన్షన్ల పంపిణీ జిల్లా కేంద్రమైన ఏలూరులో శనివారం ఉదయాన్నే ఆయన ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు తో కలిసి ప్రారంభించారు.

జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే ఫెన్షన్లు అందజేశారు. ఏలూరు 34వ డివిజన్ పాండురంగపురం ప్రభుత్వ పాఠశాల వద్ద ఎమ్మెల్యే బడేటి చంటి స్వయంగా లబ్ధిదారులకు ఫెన్షన్ల నగదు మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు క్షేత్రస్థాయిలో వారితో మమేకమై సమస్యలు తెలుసుకుని,వాటిని పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఆర్టీసీ విజయవాడ జోన్-2 ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతు ప్రజల మద్దతు పూర్తిస్థాయిలో ఉన్నప్పుడే ప్రభుత్వానికి మనోధైర్యం కలుగుతుందని, దీంతో ప్రజలకు మరిన్ని మేలు జరుగుతాయన్నారు.

ప్రజాసంక్షేమాన్ని కోరే నాయకత్వాన్నే ప్రజలు ఆశీర్వదించాలని ఆయన సూచించారు. ప్రతిరోజూ ఉదయం ఆరు గంటల నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రజారంజక పాలన అందిస్తున్నారంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు పలువురు కార్పొరేటర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ హనుమాన్ చాలీసా పూజలు



**ఏలూరు,మేజర్ న్యూస్** : స్థానిక ఆదివారపు పేట శ్రీ షిరిడీ సాయి ప్రేమ మందిర్ భజన మండలి వారి ఆధ్వర్యంలో 39వ హనుమాన్ చాలీసా ప్రోగ్రాం.శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిర్ ఆలయ ధర్మకర్త ఇసుకపల్లి తాతారావు ఇంటి ఆవరణలో ఘనంగా పూజలను నిర్వహించారు. ఈ సందర్భంలో ఇసుకపల్లి తాతారావు మాట్లాడుతూ ఎవరైనా 108 పర్యాయములు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం చేయించుకోదలచిన వారు జి.మంగ తాయారు వారిని సంప్రదించవలసిందిగా సూచించారు.వారి ఫోన్ నెంబర్:8790833719

## పాడి రైతులకు సబ్సిడీపై సమీకృత పశు దాణా పంపిణీ

జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్** : తాడేపల్లిగూడెం మండలం వెంకట రామన్న గూడెం గ్రామ సచివాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు అందిస్తున్న 50 శాతం సబ్సిడీ సమీకృత దాణా పంపిణీ కార్యక్రమంను జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా కలిసి 18 మంది పాడి రైతులకు దాణా బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డు కలిగిన పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సమీకృత దాణా పొందేందుకు పాడి రైతులు సమీపంలోని రైతు సేవా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకుని 50 శాతం సబ్సిడీపై పశుసమీకృత దాణా పొందవచ్చునని అన్నారు. పశువులకు ఈ దాణా పెట్టటం వలన పాల ఉత్పత్తి పెరిగి ఆర్థికంగా లాభము పొందవచ్చునని అన్నారు. 50 కేజీల బస్తా ధర రూ.1,110 కాగా సబ్సిడీపై .రూ.555 పొందవచ్చునని అన్నారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, సంబందిత శాఖ అధికారులు, సచివాలయం సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు - ప్రజాప్రతినిధులు ఐకమత్యం అవసరం

– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**ఏలూరు,మేజర్‌న్యూస్** : గ్రామ రెవెన్యూ అధికారిగా సుదీర్ఘ కాలం పాటు తన సేవలను అందించిన పెదపాడు మండలం ముప్పర్రు గ్రామ రెవెన్యూ అధికారి,ఏలూరు జిల్లా రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు అయిన ఆర్.ఏ.ఎస్.ఆర్ చంద్రమూర్తి (రాంబాబు) తన తన సుదీర్ఘ ఉద్యోగ ప్రయాణంలో అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధుల మన్ననలు అందుకుంటూ తాను పనిచేసే గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.పెదపాడు మండలం ముప్పర్రు గ్రామ రెవెన్యూ అధికారి , జిల్లా రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రమూర్తి పదవీ విరమణ సందర్భంగా ఏలూరులోని సిఆర్ఆర్ కళాశాల ఆడిటోరియంలో శనివారం సాయంత్రం జరిగిన అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని చంద్ర మూర్తి దంపతులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు